కర్నూలు | నంద్యాల
వార్త
29 మార్చి 2023 బుధవారం పేజీలు 4

## ఎస్‌డీపీ మిషను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు



**కర్నూలు మార్చి 28,ప్రభాతవార్త:** 35 లక్షల రూపాయల విలు గల ఎస్‌డీపీ మిషను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ప్రారంభించారు. మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నందు 35 లక్షల రూపాయల విలువ గల ఎస్‌డీపీ ( సింగిల్ డోనర్ ప్లేట్లెట్ ) మిషన్ హైదరాబాదు వికో ఫౌండేషన్ వారు డొనేషన్ గా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ఇవ్వడం జరిగింది. ఈ ఎస్‌డీపీ ( సింగిల్ డోనర్ ప్లేట్లెట్ )మిషన్ ను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తూ బ్లడ్ ను సేకరిస్తుంటారని, బ్లడ్ అవసరం ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలుస్తున్నారని సంస్థలోని సభ్యులను కొనియాడారు బ్లడ్ సేకరణ సమయంలో బ్లడ్ లో హాని కలిగించే వైరస్ లను తక్షణమే గుర్తించేలా అధునాతన టెక్నాలజీ తో తయారు చేయబడిన ఈ ఎస్‌డీపీ ( సింగిల్ డోనర్ ప్లేట్లెట్ ) మిషనును మన కర్నూలు జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీలో మొట్ట మొదటిగా వినియోగించడం చాలా గర్వంగా ఉందన్నారు, రెడ్ క్రాస్ సొసైటీ లోని సభ్యులు శ్రీశైల మహా క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి, ఉగాది పర్వదినాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. అలాంటి సమయంలో కాలినడకన మరియు బస్సు మార్గములో వచ్చే భక్తులకు ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ కేజీ.గోవిందరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమాలలో భాగంగా రక్తదాన శిబిరం, ఈత్పిబబి జీతిట ట్రైనింగులు, యువకులను ప్రోత్సహించడానికి ప్రతి కాలేజీ నందు యూత్ రెడ్ క్రాస్ ,జూనియర్ సొసైటీ ఏర్పాటు చేస్తున్నామని వారికి ప్రతి ఒక్కరికి స్వచ్ఛంద సేవలో భాగం చేస్తామని డాక్టర్ కేజీ గోవిందరెడ్డి తెలిపారు సింగిల్ డోనర్ ప్లేట్లెట్ మిషన్ ఇచ్చినందుకు వికో ఫౌండేషన్ వారికి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున జిల్లా కలెక్టర్ మరియు గోవింద రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ మహేంద్ర కుమార్, ట్రెజరర్ ఏ. రఘునాథరెడ్డి, జి .శ్రీనివాసులు, ఈసీ మెంబర్స్ కె వి సుబ్బా రెడ్డి, జి శ్రీనివాసులు ,కే అరుణ , మధు బాబురాజు ,భీమా శంకర్ రెడ్డి, ఐ నరసింహ, మీనాక్షి, పుల్లయ్య కాలేజ్ అధినేత పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళిక చదువు..
# ప్రథమానికి నెలవు..!

పది ఫలితం..
భవితకు కీలకం..

- ప్రణాళికబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితం..
- ఏప్రిల్ 3 నుంచి ఎస్‌ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు..

**కోసిగి, ప్రభాతవార్త :**

"విద్యార్థులకు పరీక్షల కాలం వచ్చేసింది..మరో నాలుగు రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి.. ప్రతి విద్యార్థికి పదో తరగతి అత్యంత కీలకం..దీంతో పదో తరగతి చదివే ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణత సాధించేందుకు అడుగులు వేస్తుంటారు..అంతేకాక పదో తరగతి విద్యార్థులు అనుమానాలు పక్కన పెట్టి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుని ముందుకు సాగితే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు..విద్యార్థులు ప్రణాళికను ఏర్పచుకుని ప్రతి రోజు చదివితే మంచి ఫలితాలు సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు..ముఖ్యంగా నేను బాగానే కష్టపడి చదివాను తప్పకుండా మంచి మార్కులు సాధిస్తాను అనే ఆత్మ విశ్వాసాన్ని ముందుగా విద్యార్థులు ఏర్పర్చుకోవాలి.. ఆ ఆత్మ విశ్వాసమే విజయానికి తొలిమెట్టు అవుతుంది.." ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 18వ తేది వరకు జరుగనున్నాయి..

• వివరాలు 2లో



# కారు.. మోటార్ సైకిల్ ఢీ..!

## ఇద్దరు మృతి

**గడివేముల, మార్చి28, ప్రభాతవార్త ;** మండలంలోని తిరుపాడు గ్రామ సమీపంలో మంగళవారంనాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. నంద్యాల నుంచి గడివేములవైపు వెళ్తున్న కారు గడివేముల నుంచి నంద్యాలకు వెళ్తున్న ఎక్స్ ఎల్ మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో నంద్యాల బొగ్గులైను హమాలీ నరసింహ(41), నంద్యాల, నందికొట్కూరులో బేకరీ వ్యాపార నిర్వాహకుడు షేక్ ఇలియాస్(59) అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న గడివేముల ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, సలీంబాషా సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.









## చెరువు కట్ట ప్రాంతాన్ని..
## పరిశీలించిన జిల్లా కలెక్టరు

**- పర్యాటక రెస్టారెంట్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టండి**

**నంద్యాల, మార్చి, 28, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణ సమీపంలోని చిన్నచెరువు కట్టపై ఉన్న పర్యాటక రెస్టారెంట్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ జిల్లా పర్యాటక అధికారిని అదేశించారు. మంగళవారం ఆ ప్రాంతాన్ని కలెక్టరు సందర్శించారు. కలెక్టరు మాట్లాడుతూ నంద్యాల పట్టణ సుందరీకరణ లో భాగంగా ప్రజలు సాయంత్రం వేళలో అహ్లాదవాతావరణంలో గడిపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్కింగ్ ప్రదేశాల్లో గుంతలు లేకుండా చదును చేయాల న్నారు. సుంకులమ్మ దేవాలయం నుంచి చిన్నచెరువు కట్టమీదుగా రెస్టారెంట్ వరకు వాకింగ్‌ట్రాక్ ఏర్పాటుకు చర్య లు తీసుకోవా లన్నారు. రెస్టా రెంట్ పరిధి ఇరువైపుల మొక్కలు పెంచడం తో పాట ఖాళీ ప్రదేశాల్లో కూడ మొక్కలు నాటి సుంద రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రెస్టారెంట్ చెరువులో ఉన్న చిన్నచెరువులో పిచ్చిమొక్కలు, వ్యర్థపదార్థాలు లేకుండా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది సహకారం తీసుకొని పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. పర్యావరణంలో భాగంగా ఈప్రాంతమంతా అహ్లాదకరంగా ఉండేవివిధంగా చేయాలని జిల్లా కలెక్టరు పర్యాటక అదికారి సత్యనారాయణను అదేశించారు. ఆయన వెంట ఉద్యోగులు, కలెక్టరు సిసి బివి నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చండి మహాప్రభో..!

**: తాహసిల్దార్ కుర్చీ వద్ద వానరుల ధర్నా**
**: వినతిపత్రాన్ని ఇవ్వడానికి వస్తే లేని అధికారి**

**ప్యాపిలి మార్చి28 ప్రభాతవార్త :** మానవునితో పాటు జంతువులు, పక్షులు కూడ సహజీవనం చేస్తున్నాయి. ఆహారం కోసం మూగజీవాలు పడుతున్న ఆరాటం చెప్పనలవి కానిది. మండుతున్న ఎండలు ఒకవైపు ఎండుతున్న గోంతును తడుపుకోవడానికి పశుపక్ష్యాదులు పడుతున్న తాపత్రయం వర్ణాతీతం. వేసవికాలంలో తమకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించడానికి మంగళవారం తాహిసిల్దార్ కార్యాలయంలోని తాహసిల్దార్ కుర్చీ వద్ద వానరసైన్యం ఉన్న దృశ్యాలు కనిపించారు. తాహసిల్దార్ కార్యాలయంలోకి వచ్చిన కోతులు ఏకంగా తాహసిల్దార్ కుర్చీ వద్ద ధర్నా చేసే రీతిలో కూర్చోని అధికారి కోసం నీరిక్షణ చేస్తున్న దృశ్యాలు కనువిందు చేస్తున్నప్పటికి అవి పడుతున్న బాధలకు సాక్ష్యాలుగా నిలిచాయని చెప్పవచ్చు. వేసవికాలం వచ్చింది ఎండలు ముదురుతున్నాయి మాకు చలివేంద్రాలను ఏర్పాటు చేయండి మహాప్రభో అన్న రీతిలో తాహసిల్దార్ కుర్చీ వద్ద వేడుకునే విధంగా కోతులు కూర్చున్నాయి. ఏది ఏమైనప్పటికి కోతులు కూడ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నాయని పలువురు చమత్కరిస్తున్నాయి.



## మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం..!

**- తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం**
**- వైఎస్సార్ ఆసరా మెగా చెక్కు పంపిణీ : మంత్రి గుమ్మనూరు జయరాం**

**ఆస్పరి,మార్చి 28,ప్రభాతవార్త :** మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన వైఎస్సార్ ఆసరా మూడవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి జయరాం,సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణంలో పొదుపు మహిళలతో కలిసి ముఖమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జయరాం మాట్లాడుతూ మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠ వేసిందని అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి గాను ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2,25,33,763లక్షల కోట్ల నగదు జమ చేసిందన్నారు. ఆలూరు నియోజక వర్గంలోని 6మండలాల్లో 2708స్వయం సహాయక పొదుపు సంఘాలకు దాదాపుగా రూ.13కోట్ల మేర అక్కచెల్లెమ్మల బ్యాంక్ ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. మండలంలో 384మహిళా గ్రూపులలో ఉన్న 3946మంది సభ్యులకు మూడో విడత రూ.1,58,64,000లు ఆసరా పథకం ద్వారా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాల ప్రయోజనాలను సద్వినియోగపరచుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం నేరుగా లబ్దిదారులకు అందచేసే ప్రక్రియ రాష్ట్రంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నీటిఎద్దడి ఉందని కొంతమంది పొదుపు మహిళలు మంత్రి దృష్టికి తీసుకుని రాగా సానుకూలంగా స్పందించి జొహరాపురం గ్రామంలో 30ఎకరాలలో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌ను ఏర్పాటుచేసి మండలంలో నీటిఎద్దడి తలెత్తకుండ త్వరలో పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్,తహశీల్దార్ కుమారస్వామి,జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్‌పిటిసి దొరబాబు,ఎంపిపి సుంకర ఉమాదేవి,వైస్ ఎంపిపి లింగమ్మ, సర్పంచ్ మూలింటి రాధమ్మ,సింగిల్ విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్,మండల సమైక్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఎంపిటిసి తంగరడోన మహాలక్ష్మి,వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య,కోకన్వీనర్ పురుషోత్తంరెడ్డి,మాజీ కన్వీనర్ రామాంజనేయులు,ఏపిఎం రాఘవేంద్ర, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,ప్రజాప్రతినిధులు,మండల నాయకులు,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఓటు వేసేందుకు రాగానే టి.డి.పి.నాయకుల కళ్ళలో ఆనందం

**- నన్ను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నించారు : ఎమ్మెల్యే ఆర్థర్**



**నందికొట్కూరు, మార్చి 28, ప్రభాతవార్త:** ఈ నెల 23న జరిగిన ఎమ్మెల్యేల కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి తన ఓటు వేసేందుకు ఆలస్యంగా వచ్చిన సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల కళ్ళలో ఆనందం తాము చూశామని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు తనను సైతం ఓ అజ్ఞాత వ్యక్తి క్రాస్ ఓటింగ్ చేయాలని ప్రలోభ పెట్టేందుకు తన కుమారునికి ఫోన్ చేసి ప్రయత్నించారన్నారు. తనకు డబ్బు ప్రధానం కాదని దివంగీత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి తనయుడు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి తనని నమ్మి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని ఆ అవకాశాన్ని ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా ప్రజలతో మమేకమయ్యానన్నారు. ఉండవల్లి శ్రీదేవికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తాను క్రాస్ ఓటింగ్ చేయలేదని మనసాక్షి చెప్పినపుడు సి.యం.ను కలిసి తన నిజాతిని నిరూపించుకునే అవకాశం వచ్చిన మాట్లాడకుండ పోయి ఇష్టానుసారంగా మాట్లాడుతు సి.యం.కు రిటన్‌గిఫ్ట్ ఇస్తాను అనడడం సరైంది కాదని స్థాయిని తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని, మనసులో ఏదో పెట్టుకొని పార్టీ సలహాదారుడు సజ్జల వలన తనకు ప్రాణ హాని ఉందని ఆరోపణలు చేయడం తగదని, నీవు ఓటు ఎవరికి వేసింది కనిపెట్టడం పెద్ద నేరమేమి కాదని 22 మందిలో నీవు ఓటు అధికార పార్టీకి వేసి వుంటే ఆరోపణ వచ్చిన రోజే సి.యం.ని కలిసి వాస్తవాలు తెలిపి ఉండవలసిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు చెరుకుచెర్ల రఘురామయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులు దిలీప్‌రాజు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు వెంకటరమణ, కౌన్సిలర్ జాకీర్‌హుశేన్, అయ్యన్న, రిటైర్డ్ ఎస్సై జాన్, తలముడిపి సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో 7 మంది విద్యార్థులు డీబార్

**- 1260 మంది గైర్హాజరు**

**నంద్యాల విద్య, మార్చి, 28, ప్రభాతవార్తః** ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల్లో మంగళవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరిగాయి. 124 పరీక్షా కేంద్రాల్లో జరిగిన వాటిలో 7 మంది విద్యార్థులు మాస్‌కాపీయింగ్, మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడుతూ డీబార్ అయినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. జనరల్ ఒకేషనల్ విద్యార్థులు 35,899 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 34,639 మంది హాజరయ్యారు. 1260 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. గోనెగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇద్దరు, వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకరు, కోవెల కుంట్ల సాంఘీక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఒకరు, కర్నూలులో నారాయణ జూనియర్ కళాశాలలో ముగ్గురు విద్యార్థులు డీబార్ అయ్యారు. ఆర్ఐఓ నాలుగు సెంటర్లు, డివిఇఓ 8, హెచ్‌పిసి 6, డిఇసి, 6, ఫ్లయింగ్‌స్క్వాడ్, 31, సిట్టింగ్‌స్క్వాడ్ 12, కస్టోడియన్ అధికారులు 29 పరీక్షా కేంద్రాలను అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నంద్యాల జిల్లాలో 13,253 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 12,640 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగ 613 మంది గైర్హాజరయినట్లు డివిఇఓ సునీత తెలిపారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.2.11 కోట్లు



**మంత్రాలయం,మార్చి 28,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మార్చి నెలకు గాను రూ.2,11,95,988 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఇందులో 7 గ్రాములు బంగారు,571 గ్రాముల వెండి భక్తులు కానుకలుగా సమర్పించినట్లు వెల్లడించారు. ఈ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మహిళల అర్థికాభివృద్దే జగనన్న లక్ష్యం..

**- మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని**



**కర్నూలు మున్సిపల్, మార్చి, 28, ప్రభాతవార్తః** రాష్ట్రంలో మహిళలు ఆర్తికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని నగర మేయర్ బి వై రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం శరీన్ నగర్ పార్కునందు కల్లూరు అర్బన్, 19,20.21,26, 27,28, 29 వార్డుల లబ్దిదారులకు నిర్వహించిన అసరా చెక్కుల పంపిణి కార్యక్రమానికి మేయర్, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. రూ.10.30 కోట్ల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం మహిళలు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, మహిళా విభాగం జోనల్ ఇంచార్జీ గాజుల శ్వేతారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు లక్ష్మీరెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, నారాయణరెడ్డి, జయరాముడు, నాయకులు నల్లబోలు గోపాల్‌రెడ్డి, కర్నాటి పుల్లారెడ్డి, సాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మీ, మెప్మా పిడి నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి నోటిఫికేషన్ లేనివారికి ఉద్యోగాలు

**పత్తికొండ,మార్చి 28,ప్రభాతవార్త :** పత్తికొండ రెవెన్యూ కార్యాలయంలో ఎలక్షన్ డేటా ఆపరేటివ్,కంప్యూటర్ ఆపరేటర్,ఈడిఎస్,అటెండర్,సబ్‌ఆర్డినేటర్ పోస్టులు ఎలాంటి నోటిఫికేషన్ లేని వారికి పోస్టులు ఇచ్చారని జిల్లాలోని నిరుద్యోగులు,ప్రజలు వాపోతున్నారు. ఏపిసిఓ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా కలెక్టర్ ఆమోదం లేకుండ జిల్లాలో ఎలక్షన్ డేటా ఆపరేటర్ పోస్టులు సొంతంగా ఫిలప్ చేసుకున్నారని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ఫిలప్ చేశారని మద్దికెర,దేవనకొండ, వెల్దుర్తి,చిప్పగిరి,పత్తికొండ,పెద్దకడుబూరం,నంద్యాల,కల్లూరు,పాణ్యం,మంత్రాలయంలో పదిపోస్టులు జిల్లావ్యాప్తంగా పూరించారని మండిపడుతున్నారు. ఆయా శాఖల్లో తమకు అనుకూలంగా ఉన్న వారికి పోస్టులు ఇచ్చుకున్నారని ఒక్కొక్క పోస్టుకు రూ.2లక్షల వరకు అమ్ముకున్నారన్నారు. పై ప్రాంతాలలో అటెండర్ పోస్టులు,సబార్డినేటర్ పోస్టులను ఫిలప్ చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏపిసిఓ ద్వారా ఫిలప్ చేయాల్సి ఉండగా ఆయా కార్యాలయాల్లో అధికారులు చేతివాటం చూపి పోస్టులు ఫిలప్ చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు, ప్రజలు కోరుతున్నారు. పత్తికొండ ఆర్డీఓ కార్యాలయంలో కూడా బయట వ్యక్తులు ఆర్డీఓ కార్యాలయం పేరు చెప్పుకుని రెండు పోస్టులు ఇప్పిస్తామని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లు తెలుస్తోంది. ఆర్డీఓ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల హవా నడుస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఆర్డీఓ ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా ఉండడంతో ఇదే అదనుగా ప్రైవేటు వ్యక్తులు చెలరేగిపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా నోటిఫికేషన్ వస్తే నిరుద్యోగులు అప్లై చేసుకోవడానికి ఎదురుచూస్తున్నారు కానీ ప్రైవేటు వ్యక్తుల మాటలు నమ్మి కొంతమంది నిరుద్యోగులు మోసపోయే ప్రమాదం ఉంది కావున సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రణాళిక చదువు..ప్రథమానికి నెలవు..!

**తరువాయి..** జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల హడావుడి మొదలైంది..దీనిపై విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది..ప్రభుత్వ పాఠశాలల్లో పది చదివే విద్యార్థి ఉత్తీర్ణుడు కావటమే కాక ఫస్ట్ క్లాస్ సాధించే దిశగా జిల్లా స్థాయిలో ప్రణాళికను రూపొందించారు..దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో హాస్టళ్లలో, రెసిడెన్సియల్ పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు..అన్ని పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళికలు చేపట్టారు.. ఇందు కోసం సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో, ట్యూటర్లతో పాటు హెచ్ఎంలు ప్రత్యేక బోధన చేసారు..వీరితో పాటు ప్రత్యేక విద్యా విషయ నిపుణులతో అవగాహన కల్పించారు.. విద్యార్థి ఉజ్వల భవిషత్తుకు పదో తరగతి ఫలితాలు తొలిమెట్టు అని అందుకు తగిన విధంగా శ్రమించి పరీక్షలకు సన్నద్ధం కావాల్సి ఉంటుంది.. విద్యార్థుల ఉన్నత చదువులకు పదో తరగతి ఫలితాలు ఎంతో కీలకం.. ప్రస్తుతం విద్యా సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సంబంధించి దాదాపు 32,616 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారు..ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 29,024 మంది, ప్రైవేట్ విద్యార్థులు 3,592 మంది ఉన్నారు.. వీరి కోసం జిల్లాలో 149 పరీక్ష కేంద్రాలను కేటాయించారు.. జిల్లాలోని ఆదోని డివిజన్ పరిధిలో 79, కర్నూలు డివిజన్ పరిధిలో 70 పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాధికారులు ఏర్పాటు చేసారు..ముఖ్యంగా జిల్లాలో 13 సమాసాత్మక కేంద్రాలు, 16 అత్యంత సమాసాత్మక కేంద్రాలను గుర్తించారు..

**సబ్జెక్ట్ టీచర్లు దూరం:** ప్రభుత్వ, రెసిడెన్సియల్, ఆదర్శ, మునిసిపల్, యూపి, ఎయిడెడ్ యూపీ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లు సేవలను ఈ పరీక్షలకు వినియోగించుకోవాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసారు. సంబందింత సబ్జెక్టుల పరీక్షల జరిగే సమయంలో ఆయా సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులను ఇన్విజిలేషన్ విధులకు అనుమతించరు. ఇన్విజిలేషన్ విధులకు పీఈటీలు, క్రాఫ్ట్ టీచర్లు, డ్రాయింగ్, మ్యూజిక్ టీచర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వీరి నియామకాలు పూర్తయిన తరువాత కూడా ఇన్విజిలేటర్ల కొరత ఉంటే ఎస్జీటీలకు ప్రాధాన్యం కల్పించాలని తెలిపారు. ఒకే పాఠశాలలో ఆరుగురు ఎస్జీటీలు విధులు నిర్వహిస్తుంటే వారిలో నలుగురిని ఇన్విజిలేషన్ విధులకు నియించాలనే నిబంధన ఉంది. ఇద్దరు ఉంటే ఒకరిని నియమించాలని, సింగల్ టీచర్ ఉన్న పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి వెసులుబాటు కల్పించారు. సెల్ఫ్ సెంటర్లు ఉన్న కేంద్రాల్లో అదే పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను, సీఎస్, డీవో, ఇన్విజిలేషన్, క్లర్క్ విధుల్లో నియమించకూడదని నిబంధనాలు తెలుపుతున్నాయి.. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహించే చీఫ్ సూపరింటెండెంట్లు విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించే ముందు నామినల్ రోల్, ఫోటో హాజరు షీట్లలో ఉన్న వివరాలను తప్పక సరిచూసుకోవాలి. అలాగే ప్రతి కేంద్రంలో కూడా సిసీ కెమరాలు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. అలాగే యాక్ట్-25ను అమలు చేయడంతో పాటు పరీక్ష కేంద్రంలో స్క్వాడ్ వచ్చినపుడు విద్యార్థుల వద్ద చీటీలు దొరికినా, పక్కవారి పేపర్లలో చూసి రాస్తున్నా ఇన్విజిలేటర్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. డిపార్టుమెంట్, చీఫ్ సూపరింటెండెంట్‌ను కూడా భాగస్వాములను చేస్తారు.. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తారు. దీంతో వీరికి 6 నెలల నుంచి మూడు ఏళ్ల వరకు జైలు, రూ.5వేలు నుంచి రూ.లక్ష వరకు జరిమాన విధించే అవకాశం ఉంది..

**పదిలంగా పరీక్షలను రాయండి:** పదో తరగతి విద్యార్థి, వారి తల్లిదండ్రులు పాటించాల్సిన సూచనలను విద్యాధికారులు ఇలా తెలియజేస్తున్నారు..

**విద్యార్థులు చేయాల్సినవి ఇవీ:** పరీక్ష కేంద్రం ఎక్కడో ముందురోజే వెళ్లి చూసుకోవాలి.. పరీక్ష రోజున ఉదయం 8.30గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి.. రైటింగ్ ప్యాడ్‌లు తీసుకెళ్లాలి..సరిపడా పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు స్కేలు వగైరా మీతోపాటు పరీక్ష హాలులోకి తీసుకెళ్లవచ్చు.. మీకు కెటాయించిన స్థానంలోనే ఉదయం 9 గంటలకు కూర్చోవాలి.. ఇన్విజిలేటర్ మీకు మెయిన్ ఆన్సర్ బుక్‌కి జతపరిచి ఇచ్చిన ఓఎంఆర్ షీట్ మీదే అని ధ్రువీకరించుకున్న తరువాతే పరీక్ష రాయడం మొదలు పెట్టాలి.. అడిషనల్ అన్సర్‌షీట్లు, గ్రాఫ్, బిట్ పేపర్లను మెయిన్ ఆన్సర్‌షీటుకు జతచేసి దారంతో గట్టిగా కట్టాలి.. అయితే దారం కట్టేటప్పుడు దానిని పేపర్‌కు బిగించి కట్టకండా పేపర్‌ను తిప్పుకునే సౌలభ్యం ఉండేలా కొద్దిగా వదులుగా ఉండేటట్లు చేసి పీటముడి వేయాలి.. విద్యార్థులు పరీక్ష హాల్‌లో చేయకూడని పనులు:- సెల్‌ఫోన్‌లు, కాలిక్యులేటర్లు, ట్యాబ్‌లు తదితర ఎలాక్ట్రానిక్ పరికరాలు తీసుకోని వెళ్లరాదు.. హాల్‌టికెట్ తప్ప వేరే ఏ విధమైన కాగితాలను వెంట తీసుకువెళ్లరాదు..

## ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య**

**కౌతాళం, మార్చి28, ప్రభాతవార్త ;** మండలంలోని బదినేహాల్ గ్రామలంఓ ఏప్రిల్ 5న చేపట్టే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం గ్రామంలో రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. అలాగే ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తూ కార్మికులను, అన్నివర్గాల వారిని ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా చేపట్టే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ఈరన్న, వెంకన్న, సాదాకలి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శంకర్, బడేసా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయండి

**కర్నూలు మున్సిపల్, మార్చి, 28, ప్రభాతవార్త:** రాష్ట్రవా ్యప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకోసం నోటిఫికేషన్లే లక్ష్యంగా భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకోవడానికి ఈనెల 31వ తేది ఎఐవైఎఫ్ అధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి శ్రీరాములు, రాష్ట్ర సమితి సభ్యులు బి శేషన్న, నాయకులు చంటి, మునిస్వామిలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు పట్టణంలోని టిజివి కళాక్షేత్రంలో ఈసదస్సు నిర్వహిస్తున్నట్లు ఇందుకోసమై నేడు కరపత్రాలు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో బాజపా ప్రభుత్వం, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం ఎన్నికల హామిలో భాగంగా తాము అధికారంలోకి వస్తే కోట్లాది ఉద్యోగాలు భర్తీచేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి ఇంటికి పంపుతున్నారని వారు మండిపడ్డారు. ఉద్యోగాల భర్తీకోసం నిర్వహించే ఈసదస్సుకు ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్, మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేంద్రబాబు, లెనిన్‌బాబు తదితర రాష్ట్ర నాయకులు హాజరవుతారని జిల్లా వ్యాప్తంగా ఉన్ననిరుదో ్యగులు అధిక సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలన్నారు.

## ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతాం

**- రాయలసీమను ఏడారిగా మారుస్తు_న్న వైసీపీ ప్రభుత్వం : సిపిఐ నాయకులు**

**నంద్యాల హాస్పటల్, మార్చి, 28, ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మించకుండా కాలయాపన చేస్తు ఏడారి ప్రాంతంగా మారుస్తున్నారని పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా పూర్తిచేయాలని, సిద్దేశ్వర ం అలుగు నిర్మాణం చేపట్టాలని సిపిఐ అధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా దీక్ష, నిరసన చేపట్టారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన దీక్షల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్, భాస్కర్, శ్రీనివాసులు, సంజీవులు, శివ బాల కృష్ణ, సుబ్బరాయుడు తదితరులు నిరాహార దీక్షలో కూర్చున్నారు. జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో జాతీయహోదా కల్పించబడిన పోలవరం ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి కోసం తాపత్రయపడు తున్నారని ప్రజలకు అవసరమైన తాగునీరు. సాగునీరు, పరిశ్రమలకు, రైతులకు అందించలేని పరిస్థితి ఉందన్నారు. సిద్దేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి రాయలసీమను కాపాడాలన్నారు చిత్తశుద్ధి ఉంటే పోలవరం ప్రాజెక్టు కోసం కేంద్రంపై వత్తిడితెచ్చి వెంటనే పూర్తిచేయాలని కోరారు. నాగరాముడు, ధనుంజయుడు, యర్రిస్వామి, మధు, లింగయ్య, సామేల్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, చంద్రమణి, అల్లాబకాష్ పాల్గొన్నారు.

## వైభవంగా గంజహళ్లి బడేసాహెబ్ మాసపూజలు

**- 80 వేల మంది పైగానే భక్తుల హాజరు**

**గోనెగండ్ల మార్చి 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన మహ్మాత బడేసాహెబ్ స్వామి వారి మాస పూజలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి.ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. పీఠాధిపతి స్వామి వారి ముని మనవడు చిన్న ముద్దుగోల్‌స్వామి స్వామి వారి జీవసమాధీ నీ ప్రత్యేక పూలతో అలంకరించి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ పూజా కార్యక్రమంలో వేలాది మంది భక్తులు హాజరయ్యారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే పలు రాజకీయ పార్టీల నేయకులు స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సాయంత్రం కూచిపూడి నృత్యప్రదర్శన, భజనగీతాలు, అన్నమయ్య,సంకీర్తనలు,ఖావ్వాలి గీతాలాపన భక్తి గీతలు పోటీలు నిర్వహించారు.భక్తులకు ఏలాంటి ఆటంకం రాకుండా ఉండేందుకుగాను పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.తీగునీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను గ్రామ సర్పంచ్ రాముడు,కార్యదర్శి తాటికొండ వెంకటేశ్వర్లు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. మట్టిగాజుల దుఖానాలు,బోమ్మల దుఖానాలు మహిళలను ఎంతాగానో అకట్టుకున్నాయి. ఈ మాస పూజలు ప్రశాంతంగా జరగంతో నిర్వహకులు,పోలీసులు,వ్యాపరులు ఊపిరి పీల్చుకున్నారు.

## పెరిగిన పంచాయతీ ఆదాయం

**- వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వినియోగిస్తాం ; డీయల్‌పీఓ నూర్జహాన్**

**కౌతాళం, మార్చి28, ప్రభాతవార్త ;** స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళశారం సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య అధ్యక్షతన డీయల్‌పీఓ నూర్జహాన్, సెక్రటరీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో గత యేడాది కంటే ఈ యేడాది పంచాయతీకి ఆదాయం రూ.1,86,000 పెరిగిందన్నారు. దినసరి సంత మార్కెట్ రూ.18,500లకు వడ్డే గురురాజా దక్కించుకున్నారు. కమేళా రూ.34 వేలకు ఈడిగ వసంత, బండిమెట్టను రూ.4,25,000లకు ఈడిగ ఉపేంద్ర వేలం పాటలో దక్కించుకున్నారు. గత యేడాది కంటే ఈ యేడాది రూ.1,86,000 అధికంగా ఆదాయం వచ్చినట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వినియోగిస్తామని డీయల్‌పీఓ నూర్జహాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. వేలం పాటలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, సిబ్బందితో పోలీస్‌బందోబస్తు నిర్వహించారు.

## మాజీ సర్పంచ్‌కు పితృవియోగం

**కౌతాళం, మార్చి28, ప్రభాతవార్త ;** మాజీ సర్పంచ్ అవతారం తండ్రి మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతి తీరనిలోటని వాపోయారు. అంత్యక్రియల్లో పీఏ వెంకటరామిరెడ్డి, బుజ్జిస్వామి, సర్పంచ్ పాల్ దినకర్, వివిధ గ్రామాల నుంచి వైఎస్సార్సీపీ కార్యకర్తలు, దళిత నాయకులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలి

**వెల్దుర్తి,మార్చి28,ప్రభాతవార్త :** విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని అశోక్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ అశోకవర్ధన్‌రెడ్డి అన్నారు.మండలంలోని సూదేపల్లి హైస్కూల్‌లో సెయింట్ లూథరన్ ఎడ్యుకేషనల్,హెల ్త్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం విద్య-విలువలపై కార్యక్రమం చేపట్టారు.గ్రామసర్పంచ్ బాలక్రిష్ణతో కలిసి అశోకవర్ధన్‌రెడ్డి,సొసైటీ అధ్యక్షులు డాక్టర్.తిప్పన్న విద్యార్థులకు పెన్నులు,పరీక్షల ప్యాడ్స్ పంపిణీ చేశారు.

## క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

**- ఆదోనిలో క్రైస్తవుల భారీ శాంతి ర్యాలీ**

**ఆదోనిలీగల్, మార్చి28, ప్రభాతవార్త ;** దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని క్రైస్తవ సంఘాల సేవకులు, ఫాస్టర్లు కోరారు. మంగలవారం ఎస్‌కేడీ కాలనీ సియోనూ ప్రార్థనా మందిరం దైవ సేవకుడు ప్రకాష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదోని డివిజన్‌లోని క్రైస్తవ ఐక్య సంఘాల భారీ శాంతి ర్యాలీని చేపట్టారు. ఎమ్మిగనూరు సర్కిల్ మున్సిపల్ మెయిన్ రోడ్డు మీదుగా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వరకు చేరుకుంది. దైవ సేవకుడు ప్రకాష్కుమార్ ఫాస్టర్లు డాక్టర్ విజయ్, ఎమ్మెఎస్ రావు కల్వారికొండ ఆనంద్‌రాజు, జువా, విక్లిప్, ఫిలిప్ ఆల్బర్ట్ మాట్లాడుతూ క్రైస్తవ్యం మతం కాదు మార్గమం అని పేర్కొన్నారు. కొందరు అనసవరంగా క్రైస్తవులపై దాడులకు పాల్పడడం అన్యాయమన్నారు. క్రైస్తవులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దేశాధినేతలు, రాష్ట్ర అధినేతలు, అదికారులు, అధిపతులు, దేశంలోని అందరి క్షేమం కోసం ప్రభుత్వాల కోసం ప్రార్థన చేస్తున్నామన్నారు. అక్కడి నుంచి కొంతమంది ఫాస్టర్లు సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. క్రైస్తవులకు దాడులు జరగకుండా భద్రత కల్పిస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎలాంటి ఘటన జరిగినా తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు ఆల్బర్ట్, తిమోతి, విజయ్, ఆనంద్‌రాజు, రవికుమార్, జేమ్స్, ఆంతోనీ, వి.ఆశీర్వాదం, జయరాజు, సంగటి దేవదానం, శేషం దేవదాసు, థామస్, జైపాల్, రాజేష్, నీలాంబరం, మధు, రమేష్, మనోహర్, సామెల్, రమేష్ నతానియేలు, ఎలిషా పాల్గొన్నారు.

## శ్రీశైలం ఏమ్మేల్య్ శిల్పా చేతులమీదుగా వై.ఎస్.ఆర్ అసరా




**శ్రీశైలం ప్రాజెక్టు,మార్చి28,ప్రభాతవార్త :** శ్రీశైలం మండలంలోని పోదుపు మహిళలకు మంగళవారంనాడు స్థానిక రెడ్డి కలా ్యణ మండపంలో జరిగిన సమావేశంలో వై.ఎస్.ఆర్ అసరా పథకం క్రింద 334 స్వయం సహాయక సంఘాలకు 3 వ విడతగా ఒక కోటి డైబై తోమ్మిది లక్షల యాబై ఐదు వేల తోమ్మిది వందల ముపై రెండు రూపాయల చెక్కును శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి చేతుల మీదుగా పోదుపు మహిళలకు చెక్కును అందజేసారు.ముందుగా ఏమ్మేల్య్ జ్యోతిప్రజ్వలన గావించారు.అనంతరం ముఖ్యమంత్రి జగన్ మొహన్‌రెడ్డి చిత్రపటంకు పాలభిషేకం చేసారు.ఈ సందర్బంగా ఏమ్మేల్య్ శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లడుతూ జగనన్న ప్రభుత్వం నిరపేదలకు ఆర్థికంగా ఎదగాలని కాంక్షిస్తూ అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని చెప్పారు.ఈప్రభుత్వంలో కడుపులో బిడ్డ పడినప్పటి నుండి బిడ్డ పెరిగి పెద్ద వాడై చదువు పూర్తి చేసేంత వరకు ప్రభుత్వమే అన్ని ఖరు ్చలు భరిస్తుందన్నారు.ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి పేదల సంక్షేమం కోరకు పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేయడం జరిగిందని వివరించారు.ఈ రోజు ఏపిలో జరిగేటువంటి కార్యక్రమాలపైన ఇతర రాష్టలు కూడా మన వైపు చూడడం జరుగుతుందని అన్నారు.కాగా మంచి చేసే ప్రభుత్వలను పోగోట్టుకోకుండా అందరు సహకరించాలని తెలిపారు.గత ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేసిన దాఖాలాలు లేవని పునర్దుఘాటించారు.బారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇటువంటి పథకాలను అమలు పరలేదని పేర్కన్నారు.గత టిడిపి ఫ్రభుత్వంలో చంద్రబాబునాయుడు మహిళలను,రైతులను,విధ్యార్దులను,దళితులకు భూమి ఇస్తానని,ఇళ్లు కట్టిస్తానని తదితర వంటివాటిని చేస్తానని మొసం చేయడం జరిగిందని ఆరోపించారు.ఈ రోజు ముఖ్యమంత్రి జగన్‌మొహన్‌రెడ్డి ఇచ్చిన పథకాల ద్వారా ఇంటింటికి 10 నుండి 13 లక్షల వరకు పథకాల ద్వారా లబ్ధిపోందడం జరిగిందని తెలిపారు.ఈక్రమంలోనే ప్రతి ఒక్కరు అలోచించి ఎన్నికల్లో నిర్ణాయాణాలు తీసుకోవాలని తెలిపారు.పెదలకు ఉపయేగపడే ప్రభుత్వాలకు పట్టం కట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండలం తహశీల్దార్ రాజేంద్రసింగ్, వై.ఎస్.ఆర్ పార్టి నాయకులు భరత్‌రెడ్డి,రజాక్,గుండయ్య,వట్టివెంకటరెడ్డి,రఫి తదితరులు పాల్గోన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే..

**- నారాయణపురం గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం**

**ఆదోని రూరల్,మార్చి 28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తాగునీటి సమస్యను పరిష్కరించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని సర్పంచ్ అళ్లమ్మ గారి సరళమ్మ,అల్లమ్మ గారి పురుషోత్తంరెడ్డిలు అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామంలో రీసర్వే పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి తమ వీధిలో నీరు రావడం లేదని మేము చాలా దూరం నుంచి భీమరాయ దేవాలయం దగ్గర నుంచి తెచ్చుకుంటున్నామని,మా వీధిలో పైప్‌లైన్ వేసి మాకు నీటి కష్టం తీర్చాలని ఎమ్మెల్యేని కాలనీవాసులు కోరడం జరిగిందన్నారు. ఇందుకు ఎమె ్మల్యే సాయి స్పందించి తాగునీటి పైప్‌లైన్,రోడ్డు వేసిన తర్వాతే మీ ఊరిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వస్తానని మాటిచ్చారని అన్న మాట ప్రకారంగా మంగళవారం గ్రామంలో తాము దగ్గరుండి పైప్‌లైన్ వేయించినట్లు తెలిపారు. త్వరలో రోడ్డు కూడా వేస్తామని చెప్పారు. దీంతో ప్రజలు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి, సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ,పురుషోత్తమ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి28,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## కుమార స్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి28,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,ఈఓ లవన్న లు పాల్గోన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## రామిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

**-టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి**

**వగరూరు(మంత్రాలయం),మార్చి 28,ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకుడు వగరూరు రామిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని.ఆయన లేని లోటును ఎవరూ పూడ ్చలేరని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రామిరెడ్డి సొంత గ్రామమైన వగరూరులోని వారి ఇంటికి వెళ్ళి రా మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ రామిరెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు రామిరెడ్డిని ఏవిధంగా ఆదరించారో వారి కుటుంబ సభ్యులను కూడా అదేవిధంగా ఆదరించాలని కోరారు.పార్టీ కార్యకర్తలు,నాయకులు వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.కుటుంబ సభ్యులు ఆదరణ కలిగి ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,మల్లికార్జునరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి,అబ్దుల్,ఎల్లారెడ్డి,చావడి వెంకటేష్,నక్కి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎఫ్ నిబంధనలు పాటించండి

**కర్నూలు నూ ్యసిటి, మార్చి, 28, ప్రభాతవార్త:** అకౌంట్ జనరల్ ఆంధ్రప్రదేశ్ వారి అదేశాల మేరకు ప్రతి డ్రాయింగ్ అండ్ డిస్‌బర్స్‌మెంటు అఫీసరు జీతం బిల్లులు ట్రెజరికి సమర్పించునప్పుడు ఉద్యోగులు జిపిఎఫ్ ఖాతా నంబరు ఓడిడి లాగిన్ నందు ఖచ్చితంగా నమోదుచేయవలెను. నాల్గవ తరగతి ఉద్యోగులు పదోన్నతి పొందిన తరువాత అట్టివారు జిపిఎఫ్ అటాచ్‌మెంట్ కొరకు అప్లయి చేసుకోవాలి. డిడిఓలు వారి అప్లికేషన్ ట్రెజరీ ద్వారా అకౌంటెంట్ జనరల్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపోజల్ పంపవలెను, ఉద్యోగులు కొత్తగా జాయిన్ అయిన వెంటనే ప్రాన్ నంబరు కొరకు అప్లయి చేయవలెను, వారి రెండవ జీతం బిల్లులో ప్రాన్ నంబరు ఖచ్చితంగా నమోదు చేయవలెను. ప్రాన్ అప్లికేషన్‌లో బ్యాంకు అకౌంట్ వివరాలు, నామినీ వివరాలు, మొబైల్ నంబరు, ఈమెయిల్ అడ్రస్ ఖచ్చితంగా పొందుపరచాలి.

## నాణ్యతతో కూడిన రహదారులు వేయాలి

మద్దికెర,మార్చి 28,ప్రభాతవార్త

గ్రామాల్లో నాణ్యతతో కూడిన రహదారులు వేయాలని సిఐటియు మండల కార్యదర్శి రాముడు అన్నారు. మంగళవారం సిఐటియు ఆద్వర్యంలో తహశీల్దార్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పత్తికొండ-గుంతకల్ బైపాస్ రోడ్డుకు మరమత్తులు ప్రారంభించారని అలాగే ప్రస్తుతం బురుజుల నుంచి మద్దికెర వరకు వేస్తున్న రోడ్డు మరమత్తు పనులు నత్తనడకన జరుగుతున్నాయన్నారు. అయితే ఇప్పటివరకు వేసిన మరమత్తులు చాలా అద్వాన్నంగా ఉన్నాయని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి నాణ్యతతో కూడిన రోడ్డు వేయాలన్నారు. బురుజుల గ్రామంలో జెజెఎం కింద వచ్చిన ఉచిత కొళాయిలను వేయడంలో చాలా ఆలస్యం చేస్తున్నారన్నారు. వెంటనే ఉచిత కొళాయిలను వేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యడవలి రాముడు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కడవల రవికుమార్,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి28,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ,బిల్వోదకం, గంధోధకం, పుష్పోదకం,శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## రామాలయంలో శ్రీరామనవమి కళ్యాణం

**నంద్యాల, మార్చి, 28, ప్రభాతవార్త:** పట్టణంలోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. శ్రీభగవత్‌సేవా సమాజ్ నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మధుసూధన్‌రావు, మాఘం గురుప్రసాద్, దేవరశెట్టి శ్రీనివాసులు అధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల కళ్యాణమహోత్సవానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. కళ్యాణవేదికను అలంకరించారు. సీతమ్మవారికి వడిబాలోత్సవం (ఒడిబియ్యం) కార్యక్రమాన్ని నిర్వహిస్తామని భక్తులు ఏవరైనా అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకోవచ్చన్నారు. శ్రీరామనవమి పండుగ అనంతరం సీతారాముల వారికి పట్టాభిషేకం కార్యక్రమాన్ని రామాలయంలో వైభవంగా నిర్వహణకు ఏర్పాటు చేశామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

## నేడు దేవనకొండకు మంత్రి జయరాం రాక

**దేవనకొండ, మార్చి 28,ప్రభాతవార్త :** నేడు దేవనకొండకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,వారి సోదరులు శ్రీనివాసులు,నారాయణస్వామిలు వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి విచ్చేస్తున్నట్లు జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి లక్ష్మీదేవిలు మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. స్థానిక సొసైటీ నందు జరిగే వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వార్డు మెంబర్లు,సచివాలయ కన్వినర్లు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఏప్రిల్ 5న జరిగే కార్మిక,కర్షక ప్రదర్శన జయప్రదం చేయండి

**ఆస్పరి,మార్చి 28,ప్రభాతవార్త :** దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ 5న జరిగే కార్మిక,కర్షక ప్రదర్శన జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవన్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కార్మికులు, కర్షకులు లక్షలాది మందితో మహా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న,గోపాల్,ముక్కన్న,వెంకటేష్, మునెప్ప,అజీమ్‌ఖాన్ తదితరులున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,మండల కార్యదర్శి బి వీరారెడ్డిలు ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే పోరాట ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ముగిసిన బహిరంగ వేలం

**పత్తికొండ,మార్చి 28,ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం 12గంటలకు జరిగిన బహిరంగ వేలం పాటలో పాల్గొన్న డిఎల్‌పిఓ శ్రీకాంత్ చౌదరి,ఈఓ నరసింహులు,సర్పంచ్ కొమ్ముదీపిక,సివ మురళీమోహన్ సమక్షంలో మంగళవారం బహిరంగ వేలం ప్రశాంతంగా ముగిసింది. ఈ వేలంపాటలో అనేకమంది పాల్గొని వారపుసంత,దినపు కూరగాయల సంత, బస్టాండ్,మాంసం మార్కెట్‌లకు వేలం నిర్వహించారు. పాటదారులు పోటాపోటీగా పాటను కొనసాగించారు. ఉత్కంఠంగా సాగిన వేలంపాటలో వారంపుసంత రూ.1లక్ష15వేలు,బస్టాండ్ రూ.15,60వేలు,మాంసపు మార్కెట్ రూ.22,300లకు స్థానిక మాజీ సర్పంచ్ సోమశేఖర్ దక్కించుకోగా దినపు కూరగాయల మార్కెట్ సంతను రూ.5లక్షల95వేలకు స్థానిక వైసిపి నాయకులు హుస్సేన్ పీరా దక్కించుకున్నారు. ఈఓ నరసింహులు మాట్లాడుతూ గతంలో ఈ వేళాలకు సంబంధించి కరోనా ఉండడం వల్ల తక్కువ రేట్లకు వేలంపాడారని మంగళవారం జరిగిన వేలంపాటలో ఎక్కువగా వేలం పాడారని దీంతో గ్రామ పంచాయతీకి ఆదాయం పెరిగిందన్నారు.వేలంపాటదారులు,పంచాయతీ సిబ్బది పాల్గొన్నారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి28,ప్రభాతవార్త :** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున(ఏ రోజుముందుగా వస్తే ఆరోజు)శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం.ఈ సంవత్సరం ఏప్రిల్11న ఈ కుంభోత్సవం నిర్వహించడం జరుగుతుంది.అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు,గుమ్మడికాయలు,నిమ్మకాయలు,మొదలైనవి సమర్పించడం)ఈ కుంబోత్సవం జరిపించడం ఆనవాయితి.కుంబోత్సవం రోజున స్త్రే వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహరతి సమర్పించడం ప్రదాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకోని మహశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా మంగళవారం రోజున అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి,ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది.తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమరి ్పంచబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఆలయ సహయ కార్యనిర్వహణాదికారి హరిదాసు,పరవేక్షకులు శివప్రసాద్,అర్చకస్వాములు పాల్గోన్నారు.

## సమయపాలనపాటించని గ్రామసచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

**పాములపాడు రూరల్,మార్చి28,ప్రభాతవార్త :** మద్దూరుగ్రామసచివాలయ సచివాలయ సిబ్బంది మంగళవారం ఉదయం 11.30 గంటల సమయందాటిన విధులకు హాజరుకాకపోవడంపై మద్దూరుగ్రామసచివాలయంవద్దబహూజన్ సమాజ్ వాది పార్టీనాయకులు తమ నిరసనలు తెలిపారు.బహుజన్ సమాజ్‌వాదిపార్టీ నాయకులు లింగాలస్వాములు,పెద్దన్న మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణం,త్రాగునీటిసమస్య,వీధిదీపాల ఏర్పాటు కోసం సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందచేసిన పట్టించుకోలేదనితెలిపారు.విధుల పట్లనిర్లక్ష్యం వహిస్తున్న సచివాలయ సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండు చేశారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

**పాములపాడురూరల్,మార్చి28,ప్రభాతవార్త :** మండలపరిధిలోని వేంపెంట గ్రామంలోని చెంచుకాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికికృషి చేస్తామని ఎంపిడివో సుమిత్రమ్మ తెలిపారు.మంగళవారం వేంపెంటగ్రామంలోపర్యటించిన ఎంపిడివో గిరిజనులసమస్యలను అడిగితెలుసుకొన్నారు.ఎంపిడివోమాట్లాడుతూ ఆర్డీటిసమంతో 21గృహనిర్మాణాలు,సదరం సర్టిఫికేట్ ఆధారంగా గిరిజనులకు పించన్లు అందచేయనున్నట్లు ఎంపిడివో తెలిపారు.

## ముగిసిన వాహనాలు వేలంపాటలు

**ఆలూరు రూరల్,మార్చి 28,ప్రభాతవార్త :** ఆలూరు సెబ్ కార్యాలయం నందు మంగళవారం నంద్యాల అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆద్వర్యంలో మంగళవారం వాహనాల వేలంపాట నిర్వహించారు. మొత్తం 14వాహనాలకు వేలంపాటలు నిర్వహించగా రూ.3,64,620లు వచ్చిందని ఈ నగదును ప్రభుత్వ ఖజానాకు జమచేయడం జరుగుతుందని సెబ్ సిఐ వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్ఐలు రాజశేఖర్,భీమప్ప,సిబ్బంది పాల్గొన్నారు.

## పడమర నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి ఎంఈఓ సుభాన్



**పగిడ్యాల, మార్చి 28,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖాధికారి సుభాన్ తనిఖీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థులకు అందజేస్తున్న రాగిజావను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరంగా తయారుచేసి విద్యార్థులకు అందజేయవలసిన బాధ్యత ఎంతైనావుందనీ, మధ్యాహ్నభోజన నిర్వాహకులకు మండల విద్యాశాఖాధికారి సుభాన్ సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ పాల్గొన్నారు.

## మహిళలపై నేరాలను నియంత్రించాలి



**మంత్రాలయం,మార్చి 28,ప్రభాతవార్త:** సమాజంలో మహిళలపై జరిగే నేరాలను తప్పకుండా నియంత్రించాలని సిఐ శ్రీనివాసులు మహిళా పోలీసులను ఆదేశించారు.మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భగా సిఐ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో జరిగే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని సూచించా రు.రాజకీయ సమస్యలు,స్థానిక సమస్యలు,సైబర్ నేరాలు,మహిళలపై నేరాలు తదితర సమస్యలను గుర్తించి తమకు చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మనప్రభుత్వం

**తుగ్గలి,మార్చి 28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్న జొన్నగిరి గ్రామంలో నేడు సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ జిట్టా నాగేష్‌యాదవ్,సచివాలయ మండల కన్వీనర్ హనుమంతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖ ల అధికారులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పాఠశాల విద్యార్థులకు తక్షణమే ఒంటపూట బడులు నిర్వహించాలి




**నంద్యాల, మార్చి, 28, ప్రభాతవార్త:** జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఒంటిపూట బడులపై రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖాధికారులు త్వరగా నిర్ణయం తీసుకొని చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ఎడి శ్యామ్యూల్ పాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర ్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యాసంవత ్సరం మార్చి 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నారన్నారు. అయితే ఈసంవత ్సరం మార్చి పూర్తి అవుతున్నా కూడ ఒంటిపూట బడులపై ఇంతవరకు నిర్ణయం తీసుకోకపోవడం చాల దారుణమన్నారు. రోజు రోజుకు ఎండ తీవ్రత ఎక్కువ అవుతున్నా పట్టించుకోకపోవడం విద్డూరమన్నారు. మధ్యాహ్నభోజనం ఎండలో తిని అక్కడే కుప్పకూలిపోతున్నారని చాల పాఠశాలల్లో ఓఆర్ఎస్ ద్రావణాన్ని కూడ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఎండకాలం కావడంతో చాల పాఠశాలల్లో మంచినీరు కూడ సరిగా అందుబాటులో లేదని తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలలకు పంపాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర్ అధ్యక్షులు, కార్యదర్శులు వెంకటేష్, మునిస్వామి, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి



**కర్నూలు విద్య, మార్చి, 28, ప్రభాతవార్త:** ఏప్రిల్ 3న ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల్లో అన్ని రకాల విధుల నుంచి దీర్ఘకాలంగా అంగవైకల్యం, ఊపిరితిత్తుల డయాలసిస్, క్యాన్సర్, గుండెజబ్బులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు, గర్భం, చంటిపిల్లలు కలిగిన మహిళా ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, సీనియర్ నాయకులు శేఖర్, గోవింద్, ప్రసాద్, శివనాగిరెడ్డిలు అధికారులను కోరారు. ఈసందర్భంగా పరీక్షల విభాగం అసిస్టెంటు కమిషనరు చంద్రభూషన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కమిషనరు సానుకూలంగా స్పందిస్తు ఈవిషయాలను తన దృష్టికి ఏవరైనా తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు.

## సర్వీస్ రూల్స్ ప్రకటన పట్ల హర్షణీయం



**ఆదోనిటౌన్, మార్చి28, ప్రభాతవార్త ;** మున్సిపల్ యూనిఫైడ్ ఎడ్యుకేషనల్ సర్వీస్ రూల్స్ ప్రకటన పట్ల ఎంటీఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ ప్రకటన సూచనలను అమలు చేయాలని కోరారు. అన్ని విభాగాల మున్సిపల్ ఉపాధ్యాయులకు సమన్యాయం జరగాలంటే మున్సిపల్ యాజమాన్యం కిందకు తీసుకొని సఫలీకృతం చేయాలని కోరారు. డీయస్సీ ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులు, నాన్ డీయస్సీ నియామకమైన ఉపాధ్యాయుల సీనియారిటీ విషయం పట్ల తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు అనిల్‌కుమార్, దస్తగిరి, మద్దయ్య, కోటన్న, చంద్రమౌళి, బసవరాజ్, మహేష్, రమేష్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవముగా బార్ అసోషియేషన్ ఎన్నికలు



**కోవెలకుంట్ల,మార్చి 28,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల బార్‌అసోషియేషన్ ఎన్నికలు ఏకగ్రీవముగా నిర్వహించారు.మంగళవారము కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జికోర్టు నందు బార్ అసోషియేషన్ ఎన్నికలు సీనియర్ న్యాయవాదులు లాయరుబాబు(సాయికృష్ణమూర్తి) జియల్ నరసింహులు మదుసూదనరెడ్డి తిరుపతయ్య, నేతృత్వంలో ప్రశాంతముగా నిర్వహించారు.ఇందులో అధ్యక్షులు షేక్ ఖాశీవసాహెబ్, ఉపాధ్యక్షులుగా రాజశేఖరు, సెక్రటరీగా యం.ఓబులేసు, జాయింట్ సెక్రటరీగ కె.రమేష్, ట్రెజర్‌గా నాగేశేషులను ఏకగ్రీవముగాఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు అరికట్ల మల్లికార్జునరెడ్డి,శ్రీనివాసులు, బాలమురళీకృష్ణ, గండా విష్ణుమనోహరరెడ్డి మదు మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## మనలను మనం ముందుగా గౌరవించుకుంటే ఇతరులు మనలను-వ్యక్తలు



**కోవెలకుంట్ల,మార్చి 28,ప్రభాతవార్త :** ముందుగా మనలను మనము గౌరవించుకోవాలని ఒక మహిళ బాగుంటే మరో అమె ఈర్శపడటము మానుకుని అమెను గౌరవించుకోవాలని యస్ఐ మౌళాలి, మైనరుఇరిగేషన్ ఛైర్మన్ కర్రగిరిజా, జాతీయ అవార్డు గ్రహించిత, విజయుదుర్గ,మాజీ సర్పంచు ,ఇన్నరువీల గౌరవాద్యక్షులురాలు వాసగిరి శోబారాణిలు అన్నారు.మంగలవారము స్థానికి రోటరీ క్లబ్ స్వర్గీయ వాసగిరి రత్నమ్మ నందు ఇన్నవీల్ నేతృత్వంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఇన్నరువీల్ గౌరవాద యక్షులు, పట్టణ మాజీ సర్పంచు, స్వర్గీయ వాసగిరిరత్నమ్మ ట్రస్టు సెక్రటరీ వాసగిరిశోబారాని అద్యక్షత సన్మానాలు నిర్వహించారు. ఇందులో దేశ ప్రదాని నరేంద్రమోడీచేత ప్రసంగశలు అందుకున్న విజయదుర్గకు, అలాగే యస్ఐ మౌళాలి, మైనరు ఇరిగేషన్ ఛైర్మన్ కర్రా గిరిజను సన్మానించారు. అనంతము వారు మాట్లాడుతూ స్త్రీలకు స్త్రీలు శుత్రువులను చెప్పారు. ముఖ్యంగా స్త్రీలు ఒకరినొకరు గౌరవించుకోవడము ముందుగా నేర్చుకోవాలన్నారు. అలాగే మన ఇంట్లో మనము ఎలా ఉంటు మన పిల్లలు అలా తయారు అవుతారని చెప్పారు.ప్రతి చోట పురుషులతో పాటు స్త్రీలు సమానమే అనే నినాదము కేవలము గోడల మీద వ్రాయడానికే సరిపోతుందని చెప్పారు.మన ఇంట్లో మనము పుట్టినప్పటి నుండి నేటికి మగపిల్లవాడిని ఒక విదముగా అడపిల్లను మరో విదముగ ఎంతో కట్టుబాట్లతో పెంచుతున్నారని చెప్పారు. అందుకే మనము ఇళ్లనుండే పోరాటము మొదలు పెట్టాలన్నారు. ఈకార్యక్రములో ఇన్నరు అద్యక్షులురాలు యామిని విజయలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ అట్రాసిటి కేసు ఫాల్స్‌పై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు



**నంద్యాల విద్య, మార్చి, 28, ప్రభాతవార్త:** ఉద్దేశ్యపూర్వకంగా అట్రాసిటి కేసు ఫాల్స్ చేయడంపైన సస్పెండ్ అలవెన్స్ మంజూరు చేయకుండా అర్ధిక బహిష్కరణ చేసి వేదిస్తు అవమానించారని హిందీ స్కూల్ అసిస్టెంటు కె సతీష్‌కుమార్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌మారుమూడి విక్టర్ ప్రసాద్‌కు ఫిర్యాదుచేస్తు వినతిపత్రం ఇచ్చారు. జిల్లా ఎస్పీ అదేశించిన 15 రోజుల తరువాత రేవనూరు పిఎస్‌లో 7 మందిపై ఐపిసి సెక్షన్లు లేకుండా కేవలం ఎస్సీ ఎస్టీ అట్రాసిటి పిఓఏ యాక్టు 1989 ప్రకారం సెక్షన్ 3 (1) (జడ్‌సి) కింద కేసు నమోదుచేశారు. విచారణ సమయంలో పలు అధారాలు సమర్పించారు. విచారణాధికారి కేసును ఫాల్స్ చేసిన అంశంలో మరోకసారి ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశామని జాయింట్ కలెక్టరుతో విచారణ చేయిస్తామని హామి ఇచ్చినట్లు సతీష్‌కుమార్ తెలిపారు. కేసును పునఃవిచారణ చేసి అక్రమ సస్పెన్షన్‌పై న్యాయం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బహుజన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు మోహన్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులను ఎస్సీ అమోదం హార్షణియం

**-జగన్‌నన్నకు యావత్ దళిత క్రైస్తవులు రుణపడి ఉంటాం**



**నంద్యాల క్రైం, మార్చి, 28, ప్రభాతవార్త:** దళిత క్రైస్తవులను ఎస్సీగా అసెంబ్లీలో తీర్మాణం చేయడం పంపడం యావత్ దళిత క్రైస్తవులు హార్షించదగ్గ విషయమని నంద్యాల శాసన సభ ్యలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగృహంలో గిస్పన్ కాలనీలోని టిబిర్ చర్చి మాజీ గౌరవాధ్యక్షులు క్రిష్టఫర్, కె రాజు మాజీ అధ్యక్షులు బోరెళ్ల ఇమ్మానియేల్ ప్రస్తుత అడహాక్ కమిటీ ట్రెజరర్ రాజు, చిలకల సల్మోన్, మాజీ కౌన్సిలర్ దేవనగర్ బాష, మత్తయ్య, రవిలు కలిసి ఎమ్మెల్యే శిల్పాను దుశ ్యవలతో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దళిత క్రైస్తవుల పట్ల వివక్షత చూపారని సుదీర్ఘ కాలం నుంచి దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చడంలో విఫలమయ్యారని తెలిపారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి, దివంగత నేత డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి అసెంబ్లీలో దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీ అమోద ముద్రతో కేం ద్రానికి లేఖలు కూడ పండం జరిగిందన్నారు.ప్రస్తుత ఆయన తనయుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో దళిత క్రిష్టియన్లను ఎస్సీ జాబితాలో ఆమోద ముద్ర వేస్తు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారని తెలిపారు. కమిటీ సభ్యులు, రాజు, ఇమ్మానియేల్, సాల్మోన్, రవి, బాష, మత్తయులు మాట్లాడుతూ తరతరాలుగా దళిత క్రైస్తవులు ఎదరుచుస్తున్న ఎస్సీ జాబితాకోసం ఇది శుభపరిణామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఎల్లవేళల రుణపడి ఉంటామని రానున్న ఎన్నికల్లో యావత్ దళిత క్రైస్తవులు సపోర్టుగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో రవి, డి నవీన్, వంశీ, ప్రసాద్, రాజు, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 31న కూరగాయల మార్కెట్,కబేళా వేలంపాటలు



**దేవనకొండ,మార్చి 28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ గ్రామపంచాయతీకి సంబంధించి ఈ నెల 31న కూరగాయల మార్కెట్,కబేళా వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. వేలం నందు పాల్గొనే వారు ధరావత్తు రూ.1000లు చెల్లించి పాటలో పాల్గొనాలని,వేలంపాట గెలుచుకున్న వారు వేలం ముగిసిన వెంటనే వేలంలో పాడిన మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలన్నారు. వేలంపాట యందు మద్యం సేవించిన వారు,మతిస్థిమితం లేని వారు పాటలో పాల్గొనటానికి వీలు లేదన్నారు. ముఖ్యంగా వేలంపాటలో పాల్గొనే వారు పంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండరాదన్నారు. హెచ్చు పాట నందు నిలిచి మార్కెట్ వేలం మరియు కబేళా వేలం హక్కు పొందిన పాటదారుడిపై నిబంధనలకు కట్టుబడి ఉన్నానని రూ.100ల స్టాంపు కాగితంపై గ్రామ పంచాయతీ కార్యదర్శికి అగ్రిమెంట్ చేసి ఇవ్వాలన్నారు.

## కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలి



**తుగ్గలి,మార్చి 28,ప్రభాతవార్త :** రానున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యాకమిటీ ఛైర్మన్ గుంత రఘు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని జొన్నగిరి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్‌ఎం సునీల్‌రాజ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న ప్రతిఒక్క విద్యార్థి ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఎంత సమయం చదివామన్నది కాకుండ ఎంత శ్రద్ధతో చదువుతున్నామని గ్రహించాలన్నారు. వేకువజామున లేచి చదివిన పాఠ్యాంశాలు మెదడులో నిక్షిప్తమై మంచి మార్కెలను సాధించవచ్చునని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు సాధ్యమైనంత వరకు సెల్‌ఫోన్,టివీలకు దూరంగా ఉండటం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వతరగతి విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్,పెన్నులు పంపిణీ



**పగిడ్యాల, మార్చి 28,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నె హ్రూనగర్ జెడ్పీపాఠశాలలో మంగళవారం ఎన్‌బికె. మోక్షజ్ఞ సేవాసమితి అధ్యక్షుడు బండారు శ్రీనివాసులు అధ్వర్యంలో 10వ తరతగతి చదువుతున్న 51 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా మండల విద్యాధికారి సుభాన్ చేతులమీదుగా పరీక్షలు రాసేప్యాడ్, పెన్ను, పెన్సిల్ మాస్కులు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాసులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నుంచి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. నంద్యాల పార్లమెంటు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ మాండ్రశివానందరెడ్డి టిడిపి నాయకులు బండి జయరాజు సహాయసహకారాలతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, ప్రతి సంవత్సరం 10వతరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేస్తామన్నారు. ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన వారికి వెండి పతకాలు ప్రోత్సక బహుమతులు అందజేస్తామనీ బండారు శ్రీనివాసులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, యోగేంద్రబాబు, స్వామినాథం, నందమూరి బాల కృష్ణ, గౌరవాధ్యక్షులు రహిమాన్, కార్యదర్శి కిషోర్, కోశాధికారి తిక్కయ్య, బాలయ్య ఫ్యాన్స్ త్యాగరాజు, నాగరాజు, పగడం శేఖర్, మహేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో జరుపుకోండి

**:- ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ**

**ఆలూరు,మార్చి 28,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని గజ్జహళ్లి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు శ్రీ పోతులింగేశ్వర స్వామి జాతర ఆహ్వాన పత్రికలను సుజాతమ్మకు అందచేసి జాతరకు ఆహ్వానించారు. కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ ఏప్రిల్ 5న జరిగే పోతులింగేశ్వర స్వామి జాతరకు కచ్చితంగా హాజరవుతానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జహళ్లి తెదేపా నాయకులు పోతులింగ,గ్రామానికి చెందిన తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన వేలంపాటలు



**దేవనకొండ,మార్చి 28,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండ గ్రామ పంచాయతీకి సంబంధించి మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామ సర్పంచ్ రంగలక్ష్మి అధ్యక్షతన ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ,పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రెహమాన్‌ల ఆధ్వర్యంలో వేలంపాటలు ముగిశాయి. ఈ వేలంపాటలో బండ్లమెట్ట రూ.2,75,000లకు పొట్లన్న గారి వెంకట్రాముడు, వారపు సంత రూ.1,58,000లు చాకలి హనుమంతు,కబేల రూ.28,500లు రత్నాజీరావులు వేలంపాట పాడి దక్కించుకున్నారు.

## నేడు దేవనకొండకు మంత్రి జయరాం రాక

**దేవనకొండ,మార్చి 28,ప్రభాతవార్త :** నేడు దేవనకొండకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,వారి సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామిలు వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి విచ్చేస్తున్నట్లు జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి లక్ష్మీదేవిలు మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. స్థానిక సొసైటీ నందు జరిగే వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు,సచివాలయ కన్వీనర్లు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులకు సకాలంలో ఎరువులు అందించాం



**మహానంది, మార్చి, 28, ప్రభాతవార్త:** ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులకు సకాలంలో ఎరువులు అందించామని వచ్చే ఖరీఫ్‌లో కూడ సకాలంలో ఎరువులు అందించేందుకు సిద్దమవుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి జయదేవ్ తెలిపారు. మంగళవారం మహానంది మండలంలోని గోపవరం, గాజులపల్లె గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ఎరువులు, స్టాక్ రిజిష్టార్‌లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహానంది మండలంలో ఇప్పటివరకు 1390 మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఇంకా రైతుభరోసా కేంద్రాల్లో 27 టన్నుల రసాయనిక ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతుభరోసా సిబ్బంది ఎరువులు ఎప్పటికప్పుడు కేంద్రాల్లో నిల్వ ఉంచాలని, స్టాక్ రిజిష్టర్‌లను సక్రమంగా మెయింటెన్ చేయాలని అదేశించారు. ఈకార్యక్రమంలో నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్, మార్క్‌ఫెడ్ అసిస్టెంట్ మేనేజర్ అనుషా, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి, రైతు భరోసా కేంద్రాల సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటరు విద్యార్తులకు రెండు మార్కులు కలుపనున్న బోర్డు?

**కోవెలకుంట్ల,మార్చి 28,ప్రభాతవార్త :** అంధ్రప్రదేశ ఇంటరు బోర్డు ఇంటరు రెండవ సంవత్సరము విద్యార్థులుకు రెండు కలుపుతున్నట్లు సమాచారము. సోమవారము ఇంటరు రెండవ సంవత్సరము ఇంగ్లీసు మీడియం పరీక్ష నిర్వహించగా అందులో రెండు తప్పులు దొర్లాయని తెలుస్తోంది.దీనితో ఇంటరు బోర్డు పరీక్ష వ్రాసిన అందరిఇ రెండుమార్కులు కలుతున్నట్లు విశ్వసనీయం సమాచారము,ఇందులో ఫిజిక్సు-2లోని మూడవ ప్రశ్నకు సమాదానము రాసిన-రాయక పోయిన 2 మార్కులు కలుపుతున్నట్లు వెల్లడించినట్లు సమాచారము.

:

## కస్తుర్భాగాంధీ విద్యాలయంలో ఆన్‌లైన్ దరకాస్తుల స్వీకరణ.

**ఆత్మకూరు మార్చి 28, ప్రభాతవార్త :** ఆత్మకూరు కస్తుర్భాగాంధీ విద్యాలయం నందు నూతన ప్రవేశాలకు భాలికలు ఆన్‌లైన్ లో ధరకాస్తు చేసుకోవాలని ఫాఠశాల ప్రిన్స్‌పాల్ వి. శామల ప్రకటణ ద్వారా తెలిపారు. 6,7,8,తరగతుల తో పాటు ఇంటర్మీడియట్ చేరదలచుకొన్న భాలికలు ధరకాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 27వ తేది నుండి ఏప్రెల్ 20 వ తేదివరకు ఆన్‌లైన్ లో ధరకాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తిగల బాలికలు సదవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాశాఖ ఉన్నత అదికారుల ఆదేశాలమేరకు ఆన్‌లైన్ లో ధరకాస్తు చేసుకోంటేనే సీట్లు ఉంటాయని ఆన్‌లైన్ లో ధరకాస్తు చేసుకోక పోతే అలాంటి వారికి సీట్లు ఖాలి వుండవని ప్రిన్స్‌పాల్ వి. శామల తెలిపారు.

## కులమతాలకు అతీతంగా ఆర్ధికసాయం



**ప్యాపిలి మార్చి28(ప్రభాతవార్త):** మండల పరిధిలోని గోపాలనగరం గ్రామంలో దస్తగిరిస్వామి దర్గాలో సదింపులు చేసే షేక్ రహిమాన్ అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన షేక్ రహిమాన్ కుటుంబానికి మంగళవారం గ్రామ ప్రజలు 21వేల రూపాయలను ఆర్ధికసాయాన్ని అందించి కులమతాలకు అతీతంగా నిలిచారు. ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన షేక్ రహిమాన్ అనేక సంవత్సరాలుగా దస్తగిరిస్వామి దర్గాలో సదివింపులు చేసే వారని, ఆయనకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారని పేర్కొన్నారు. షేక్ రహిమాన్ మృతి చెందటం వల్ల అతని కుటుంబానికి అసరాగా నిలవాలనే తలంపుతో ఆర్ధికసాయాన్ని అందించినట్లు తెలిపారు.

## అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు



**ప్యాపిలి మార్చి28(ప్రభాతవార్త):** ఉపాధి హామీ పథకం పనులలో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని డ్వామా పిడి భాస్కర్‌నాయుడు హెచ్చరిం చారు. మండల కార్యాలయ ఆవరణలో మంగళవారం సామాజిన తనిఖీ బహిరంగ ప్రజావేదిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో జరిగిన పనులను సామాజిక తనిఖీల బృందం సభ్యులు పరిశీలించి నివేదికను ఇచ్చారని పేర్కొన్నారు. సామాజిక తనిఖీ సభ్యులు ఇచ్చిన నివేదికను బహిరంగంగానే విచారించి అక్రమాలకు పాల్పడిన వారి నుండి రికవరి చేసినట్లు తెలిపారు. గ్రామాలలో వలసల నివారణ కోసం అమలు చేస్తున్న ఎన్‌ఆర్‌జిఎస్ కింద ప్రతి కుటుంబానికి ఉపాధి పనులను కల్పించాలని ఆదేశించారు. కూలీలకు ఎటువంటి బకాయిలు లేకుండ కూలీడబ్బులను ఎప్పటికప్పుడు వారి ఖాతాలలో జమ చేస్తున్నామని ప్రకటించారు. నిర్ధేశించిన కూలీ వచ్చే విధంగా పనులు చేయించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, ఎమ్పీడివో ఫజిల్‌రహిమాన్, ఏపిడి శ్రీవిద్య, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి,నాగార్జున, ఏపివో, ఎమ్పీటిసిలు, సర్పంచ్‌లు, సామాజిక తనిఖీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన హైస్కూల్ విద్యార్థులు

**హొళగుంద,మార్చి 28,ప్రభాతవార్త :** ఎన్‌ఎంఎంఎస్(నేషనల్ మిన్స్ మెరిట్ స్కాలర్‌షిప్)కు 2022-23విద్యా సంవత్సరంకు గాను హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6మంది విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎన్ మల్లికార్జునగౌడ్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పెద్దహ్యాట గౌతమ్‌రాజ్,ఎన్‌ఎస్ సందీప్,హెచ్ అనుష్క,డి అక్షిత,వై పూజ,ఎస్ ప్రవళికలు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌లో ఎంపిక కావడంతో ఉపాధ్యాయులుకె దేవప్రకాష్, నరేంద్రగౌడ్, వర్షిదబేగం, రాజానాయక్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్బంగా హెచ్‌ఎం మల్లికార్జునగౌడ్ మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.12వేలు చొప్పున ఇంటర్మిడియట్ విద్యాసంవత్సరం వరకు రూ.48వేల వరకు అందించడం జరుగుతుందని హెచ్‌ఎం పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పేర్కొన్నారు.



## చెట్టు మీద కాయ లేదు సార్...
## - రైతులకు న్యాయం చేస్తాం ; ఎమ్మెల్యే



వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**మిడుతూరు, మార్చి28, ప్రభాతవార్త** ; నిండు చేను అంతా విరిగిపడింది. పండగ పోతే తెంపుకుందామనుకున్నాం సార్, చెట్టు మీద కాయ లేదు సార్ మందుల అంగడి అప్పు, కౌలు చెల్లింపు, పెట్టిన పెట్టుబడులు ఎలా చెల్లించాలి అంటూ రైతులు నియోజకవర్గం ఎమ్మెల్యే తోగరు ఆర్థర్‌కు మొర పెట్టుకోగా, మీకు ఎలాంటి ఇబ్బంది లేదు మీకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మిడుతూరులో మంగళవారం స్థానిక మండల ఐక్యసంఘం భవనంలో ఎమ్మెల్యే చేతులమీదుగా వైఎస్సార్ ఆసరా నిధులకు సంబంధించిన చెక్కును పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు పొదుపు మహిళలు పూలు వెదజల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మహిళల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి ఆసరా కల్పిస్తున్నాడన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాజీపేట, తలముడిపి, జలకనూరు గ్రామాల పరిధిలో ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన మిరప, మొక్కజొన్న, అరటి, బొప్పాయి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుర్తించిన నష్టపోయిన పంటల నివేదికను సీఎం దృష్టికి తీసుకెళ్లి గట్టిగా అడుగుతామన్నారు. మీరు ధైర్యంగా ఉండాలని, మీకు వచ్చిన నష్టం కోలుకోలేదని, తప్పనిసరిగా న్యాయం చేస్తామని పంట పొలాల సాక్షిగా హామీ ఇస్తున్నామని రైతులకు తెలెఇపారు. ఈ కార్యక్రమంలో తలముడిపి సిద్ధారెడ్డి, తిమ్మారెడ్డి, ఇనాయతుల్లా, సుకూర్, తిమ్మాపురం నాగన్న, వైకాపా నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వార్తకథనానికి స్పందన
## - అంతా మాఇష్టం అనే
## వార్త కథనానికి స్పందించిన ఎంపిడిఓ

**మహానంది, మార్చి, 28, ప్రభాతవార్తః** సోమవారం వార్త పత్రికలో ప్రచురితమైన అంతా మాఇష్టం అనే కథనానికి ఎంపిడిఓ శివనాగజ్యోతి స్పందించారు. సోమవారం సచివాలయానికి ఏవరేవరు విధులకు హాజరయ్యారు. ఉదయం ఎన్ని గంటలకు వచ్చారు, ఎక్కడి వెళ్లారు అనే విషయాలపై అరాతీశారు. అనంతరం ఆమె మాటా ్లడుతూ సచివాలయ సిబ్బంది లిఖీతపూర్వకంగా సమాధానం రాసి ఇవ్వాలని అదేశాలు జారీచేశారు. మహానంది మండలంలో సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక, సమయపాలనకు సంబంధించిన విషయంలో సుమారు 16 మంది వరకు సక్రమంగా లేనందువల్ల వారికి మెమోలు జారీచేసినటు తెలిపారు. సచివాలయ సిబ్బంది లిఖీతపూర ్వకమైన సమాధానంపై తగు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ తెలిపారు. అధార్ సేవలకు సంబందించిన డిజిటల్ అసిస్టెంట్ సెలవుపై వెళ్లడంతో ఆ స్థానంలో త్వరలో డిజిటల్ అసిస్టెంటును నియమించి అధార్ సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్యాస్ట్, ఇన్‌కంకు సంబంధించిన విషయంలో వేల్ఫేర్ అసిస్టెంట్ ఈ సేవలను కొనసాగించాలని అదేశాలు జారీచేసినట్లు తెలిపారు. హాజరుపట్టిక సమయ పాలన విషయంలో మరలా ఇలాంటివి పునరావృతం కాకుండా హెచ్చరించినట్లు ఎంపిడిఓ తెలిపారు.

## ప్రాతకోటలో యువకుడు అత్మహత్య



**పగిడ్యాల,మార్చి 28, ప్రభాతవార్త** : పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో మంగళవారం తెల్లవారు జామున జుబేర్ (22) ఉరివేసుకుని అత్మహత్యచేసుకున్నారు. చదువుకుని పనిచేయ కుండా జులాయిగా తిరుగుతుండావనీ, జుబేర్‌ను తండ్రి మందలించాడు.దీంతో మనస్థాపం చెందిన జుబేర్ రోజాలో ఉన్నందున తెల్లవారుజామున మసీదుకు వెళ్లి బాతురూములో ఉరివేసుకుని అత్మహత్యచేసుకుని మృతి చెందడంతో ముస్లీం కాలనీలో విషాదం నెలకొంది. జుబేర్ భౌతికాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరు అసుపత్రికి తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి నట్లు ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున తెలిపారు.

## నౌనేపాటయ్య స్వామిని
## దర్శించుకున్న కోట్ల సుజాతమ్మ



**ఆలూరు రూరల్,మార్చి 28,ప్రభాతవార్త :** ఆలూరు మండల పరిధిలోని మొలగవల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ నౌనేపాటయ్య స్వామిని ఆలూరు తెదేపా ఇంచార్జ కోట్ల సుజాతమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మొలగవల్లి గ్రామానికి చెందిన వార్డు మెంబర్ ఐకాంత్ యాదవ్,శ్రీ నౌనేపాటయ్య స్వామి దేవర కార్యక్రమానికి తెదేపా నాయకులు,సుజాతమ్మలు ముఖ్యఅతిథులుగా హాజరై స్వామివార్లను దర్శించుకున్నారు. ఆమెకు వారు పూలమాలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్‌నాథ్ యాదవ్, మండల కన్వీనర్ అశోక్ యాదవ్,తెదేపా నాయకురాలు సులక్షణరెడ్డి,తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం
## -నిందితుడిపై కేసు నమోదు
## -రిమాండ్‌కు తరలింపు

**మాధవరం(మంత్రాలయం),మార్చి 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ దండగాల కిరణ్‌బాబు మంగళవారం విలేక రులకు తెలిపారు.వివరాల మేరకు కోసిగి మండలం దొడ్డి బెళగల్ గ్రామానికి చెందిన బోయ రమేష్ అనేవ్యక్తి తన స్కూటర్‌పై నాలుగు బాక్సులలో సుమారు 384 మద్యం ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను తీసుకెళుతుండగా రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడిచేసి ఎం.తాండ రోడ్డులో పట్టుకున్నట్లు పేర్కొన్నారు.స్కూటర్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు.నిందితునిపై కేసు ననమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేశారు.వీరివెంట హెడ్ కానిస్టేబుల్ వీరేష్,వీరాంజినేయులు తదితరులు



## మరోసారి ఎంఎల్‌ఏగా
## బాలనాగిరెడ్డిని ఆశీర్వదించండి
### - అక్క,చెల్లెమ్మలను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రిదే
### - వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి




**మంత్రాలయం,మార్చి 28,ప్రభాతవార్త:**రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మరోసారి బాలనాగిరెడ్డిని ఎంఎల్‌ఏగా గెలిపించి ఆశీర్వదించాలని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక దుర్గారమణ కళ్యాణ మండలంలో 3వ విడత వైఎస్ఆర్ ఆసరా మెగాచెక్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్నో అబద్దపు వాగ్దానాలు ఇస్తూ ఓట్లు వేయిం చుకోవడానికి వస్తూవుంటారని అటువంటి నాయకులు మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు.ఇప్పటికి మూడుసార్లు ఎంఎల్‌ఏగా గెలిపించిన మీ అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.అదేవిధంగా రాబోయే ఎన్నికలలో సైతం బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని అక్క,చెల్లెమ్మలను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని సెలవిచ్చారు.అనంతరం మండలంలో 726 పొదుపు గ్రూపులకు రూ.3.34 కోట్ల మెగా చెక్కును సభ్యులకు అందజేశారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గిరిజమ్మ,జడ్‌పిటిసి గోవిందమ్మ,మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,ఎంపిడిఓ ప్రభావతి,ఏపిఎం జయశ్రీ,ఎంఈఓ మొయినుద్దీన్,సర్పంచ్ భీమయ్య,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్ద దాదాగిరి చేసిన
## వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

**ఆదోని,మార్చి 28,ప్రభాతవార్త :** ఇంటి వద్ద దాదాగిరి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని భాదితురాలు మలాన్‌బీ పోలీసులను కోరారు. మంగళవారం దాదాగిరి చేసిన బండల గౌస్‌పై కేసు నమోదు చేయాలని స్థానిక త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో భర్త నథాడ్ ఇస్మాయిల్‌తో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసం కావడంతో ముస్లిం సోదరులందరు శాంతియుతంగా ప్రార్థనలు చేసుకోవాలన్నారు. తన భర్త నథాడ్ ఇస్మాయిల్ ఇమామ్ కాశీ మసీదు ప్రెసిడెంట్‌గా ఉన్నారని ప్రార్థన సమయంలో మసీదులో పిల్లల వెనుక కూర్చోమని చెప్పడం జరిగిందన్నారు. దీంతో ప్రార్థన అనంతరం గౌస్ మసీదు బయట నా భర్తని అవమాన పరిచేలా మాట్లాడడం జరిగిందన్నారు. మా ఇంట్లో మా కూతురికి ఆపరేషన్ అయ్యిందని మా అత్తకు 90సం॥లు షుగర్,బిపి ఉన్నాయని,నా భర్తకి బిపి ఉందని గౌస్ ఇంటి వద్దకు వచ్చి గట్టిగట్టిగా అరవడం జరిగిందని వీరికి ఏమైన అయితే ఎవరు భాద్యత వహిస్తారని ప్రశ్నించారు. మా ఇంట్లో ఎవరికైనా ఏమైన జరిగితే గౌస్ వారి వెంట ఉన్న వారి మీద చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే గౌస్‌పై చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని సిఐని కోరారు.

## వాహనాల వేలంలో
## పెరిగిన ఆదాయం

**ఆదోనిటౌన్, మార్చి28, ప్రభాతవార్త ;** నంద్యాల ఎన్‌ఫోర్ స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ఆదోని స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 45 వాహనాలకు వేలం పాట నిర్వహించగా అందులో 38 వాహనాలను పాటదారులు దక్కించుకున్నారు. ఈ వాహనాలకు ప్రభుత్వం వారు నిర్ణయించనిఇ ధర రూ.4,88,500 కాగా వేలం పాట నిర్వహించడం ద్వారా వచ్చిన ఆదాయం రూ.10,26,500 వచ్చిందన్నారు. సుమారు 210శాతం అదనంగా వచ్చిందన్నారు. అలాగే జీఎస్టీ రూపంలో మరో రూ.1,84,770 ఆదాయం రాగా మొత్తం రూ.12,11,270 వచ్చిందన్నారు.

## చిరుధాన్యాలతోనే ఆరోగ్యం..
### :-తల్లి పిల్లల ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ పక్వాడా..




**కోసిగి, మార్చి 28, ప్రభాతవార్త :** ప్రతి రోజు అందరు తీసుకునే ఆహారంలో పోషక విలువలు ఉన్నట్లు తీసుకోవాలని, చిరుధాన్యాల్లో అవి పుష్కలంగా ఉంటాయని మంత్రాలయం ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీవో నాగమణి అన్నారు.. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు ప్రాజెక్టు సీడీపీవో సఫారున్నీసా బేగం అధ్యక్షతన అంగన్‌వాడీ కార్యకర్తలకు పౌష్టికాహార పక్షోత్స వాలను నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఉపతహశీల్దార్ రాజేష్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.. అంతకు ముందు అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసుకుని వచ్చిన పోషకాలతో కూడిన వివిధ ఆహార పదార్థాలను ప్రదర్శించారు.. అనంతరం సీడీపీవో నాగమణి మాట్లాడుతూ జామ, మునగ, కొర్రల పాయసం, సున్నండలు, రాగిజావ, జొన్నరొట్టెలు ఆహారంగా తీసుకోవడం వల్ల తల్లులు ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు.. ముఖ్యంగా గర్భిణీలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలన్నారు..గర్భిణీలకు రక్తహీనత సమస్యలు తలెత్తకుండా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, బెల్లంతో చేసిన పదార్థాలు తీసుకుంటే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని తెలిపారు.. అనంతరం ప్రీస్కూల్, ప్రైమరీ స్కూలు గురించి, పోషణ పక్వాడా గురించి టెలిగ్రామ్ యాప్ గురించి అంగన్‌వాడీ కార్యకర్తలకు వివరించారు.. సెంటర్‌లో రికార్డులను సక్రమంగా పూర్తి చేయాలని, ఆధార్ నంబర్ నమోదు కానీ పిల్లలకు సచివాలయంలో నమోదు చేసుకునేలా వారికి వివరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో మద్దమ్మ, వైకేపి ఏపియం సత్యమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సుధా, సురేఖ, ప్రీతి, బ్లాక్ ప్రాజెక్ట్ అసిస్టెంట్ రాజు, మూడు సెక్టర్‌లకు సంబందించిన అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ముగిసిన బహిరంగ వేలం

**పత్తికొండ,మార్చి 28,ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం 12గంటలకు జరిగిన బహిరంగ వేలం పాటలో పాల్గొన్న డిఎల్‌పిఓ శ్రీకాంత్ చౌదరి,ఈఓ నరసింహులు,సర్పంచ్ కొమ్ముదీపిక,సిఐ మురళీమోహన్ సమక్షంలో మంగళవారం బహిరంగ వేలం ప్రశాంతంగా ముగిసింది. ఈ వేలంపాటలో అనేకమంది పాల్గొని వారపుసంత,దినపు కూరగాయల సంత, బస్టాండ్,మాంసం మార్కెట్‌లకు వేలం నిర్వహించారు. పాటదారులు పోటాపోటీగా పాటను కొనసాగించారు. ఉత్కంఠంగా సాగిన వేలంపాటలో వారంపుసంత రూ.1లక్ష15వేలు,బస్టాండ్ రూ.15,60వేలు,మాంసపు మార్కెట్ రూ.22,300లకు స్థానిక మాజీ సర్పంచ్ సోమశేఖర్ దక్కించుకోగా దినపు కూరగాయల మార్కెట్ సంతను రూ.5లక్షల95వేలకు స్థానిక వైసిపి నాయకులు హుస్సేన్ పీరా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ నరసింహులు మాట్లాడుతూ గతంలో ఈ వేళాలకు సంబంధించి కరోనా ఉండడం వల్ల తక్కువ రేట్లకు వేలంపాడారని మంగళవారం జరిగిన వేలంపాటలో ఎక్కువగా వేలం పాడారని దీంతో గ్రామ పంచాయతీకి ఆదాయం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేలంపాటదారులు,పంచాయతీ సిబ్బది పాల్గొన్నారు.

## అక్కాచెల్లెమ్మలు బాగుండాలి
### - మూడవ విడత వైయస్ఆర్ అసరా పథకం
### చెక్కులు అందజేత - ఎమ్మెల్యే శిల్పా



అక్కాచెల్లెమ్మలకు చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,

**నంద్యాల క్రైం, మార్చి, 28, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని ప్రతిపేద మహిళ, అక్కాచెల్లెల్లు అందరు బాగుండాలనే నేపథ్యంలో వైయస్ఆర్ అసరా పథకాన్ని రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని అనాడు మాట ఇచ్చిన ప్రకారం వరుసగా క్రమం తప్పకండా రుణమాఫి చేపడుతున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ టౌన్ హాల్‌లో వైయస్ఆర్ అసరా పథక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రూ.23,73,80,319లు మెగా చెక్కులను అక్కాచెల్లెమ్మలకు అందజేశారు. ముందుగా కేక్‌ను కట్‌చేశారు. ముఖ ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి సంబరాలు చేశారు. ఈఏడాది రాష్ట్రంలో మూడవ విడతగా రూ6.419.89 కోట్ల రుణమాఫీ చేశారన్నారు. మార్చి 25 నుంచి ఏప్రిల్ 5 వరకు అక్కాచెల్లెమ్మలు అసరా సంబరాలనుల ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, కౌన్సిల్ సభ్యులు సలాముల్లా, వెంకటసుబ ్బయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జడ్పీటిసి గోకుల్‌రెడ్డి, కౌన్సిలర్లు పడగండ్ల సుబ్బయ్య వైసీపీ నాయకులు పార్థుడు, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, పిల్లి కిరణ్, తమీమ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వార్డు సచివాలయాలు
## ప్రజలకు ఎంతో ఉపయోగకరం
### - రూ.35 లక్షలతో నూతన వార్డు సచివాలయం



**నంద్యాల క్రైం, మార్చి, 28, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిషా ్టత్మకంగా ఏర్పాటుచేసిన గ్రామ వార్డు సచివాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రైతునగర్‌లో ఆ వార్డు కౌని ్సలర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్‌తో కలిసి రూ.35 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు సచివాలయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను గ్రామ వార్డు సచివాలయాల్లో వేగవంతంగా పరిష్కరించడానికి మంచి అవకాశం ఉందన్నారు. సచివాలయ వ్యవస్థ దేశంలోనే, ఇతర రా ష్ట్రాలకు ఆదర ్శంగా నిలిచిందన్నారు. గాంధీజీ కలలను కన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, వైసీపీ కార్యకర్తలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న జరిగే వాల్మీకుల కృతజ్ఞత
## సభను విజయవంతం చేయండి
### :- మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆలూరు,మార్చి 28,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో ఏప్రిల్ 2వ తేదీన జరుగనున్న వాల్మీకుల కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. మంగళ ావారం మంత్రి గుమ్మనూరు జయరాం ఓ ప్రకటన ద్వారా మాట్లాడుతూ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడంతో ఏప్రిల్ 2న వాల్మీకుల కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటలకు కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి చౌక వద్ద ఉన్న వాల్మీకి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం అక్కడ సభను ఏర్పాటు చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలూరు,ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రా లయం, కోడుమూరు,పత్తికొండ,కర్నూలు మరియు నంద్యాల జిల్లాకు సంబంధించిన వాల్మీకి,బోయ సోదర,సోదరీ మణులు,నాయకులు ,ప్రజా ప్రతినిధులు,ఉద్యమ నాయకులు పెద్దఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు కృషిచేస్తున్న సిఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలపాలని మంత్రి జయరాం కోరారు.

## మహిళల పక్షపాతి జగనన్న
## - పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**క్రిష్ణగిరి,మార్చి28,ప్రభాతవార్త :** మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో మంగళవారం వైఎస్సార్ ఆసరా 3వ విడత సంబరాల్లో బాగంగా ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఏపిఎం దాసన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే శ్రీదేవి,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,జడ్పీటిసి కెఇ సుభాషిణి,పొదుపుసంఘాల మహిళలతో కలిసి జ్యోతిప్రజ్వలన చేశారు.సిఎం చిత్రపటానికి ఎమ్మెల్యే వారితో కలిసి పాలాభిషేకం చేశారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవికి పొదుపుమహిళలు పూలమాలలు,శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట ప్రకారం 3వ విడత వైఎస్సార్ ఆసరా పొదుపులక్ష్మీ అక్క చెల్లెమ్మల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.క్రిష్ణగిరి మండలానికి 414 పొదుపుసంఘాలకు 4009 మంది లబ్దిదారులకు రూ.1కోటి 87లక్షల 86వేల రుపాయలకు చెందిన చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు.ప్రతి అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా ఎదగాలని జగనన్న మంచి సంకల్పంతో వైఎస్సార్ ఆసరాతో నగదు జమ చేస్తున్నారన్నారు.మగవారికి సమానంగా మహిళలు ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,జడ్పీటిసి కెఇ సుభాషిణి,పత్తికొండ మార్కెట్ యార్డ్ వైఎస్ ఛైర్మెన్ కటారు కొండ మాధవరావు,క్రిష్ణగిరి సొసైటీ ప్రెసిడెంట్ కంబాలపాడు బ్రహ్మానందరెడ్డి,మండల తహశీల్దార్ పురుషోత్తం,ఏపిఎం దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల నోటిఫికేషన్ల
## లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ..
### -ఈనెల 31న కర్నూలులో ఎఐఎస్ఎఫ్ ర్రాష్ట సదస్సు..



**కోసిగి, మార్చి 28, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాము అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కారణంగా ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల భవిష్యత్ కార్యాచరణను తయారు చేసేందుకే ఈ నెల 31న కర్నూలు రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు ఎఐఎస్ఎఫ్ మంత్రాలయం నియోజకవర్గ కార్యదర్శి ఎం.రాజు అన్నారు.. కర్నూలులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసారు.. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన తరువాత ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వక పోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి ఇంటికి పంపించారని ఆగ్రహం వ్యక్తం చేసారు.. ఇక రాష్ట్రంలో కూడా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో పాదయాత్రను చేస్తూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టితే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీలుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు చేతులెత్తేసారన్నారు.. ప్రభుత్వం చేపట్టి నాలుగు సంవత్సరాలు అవుతున్నా ముఖ్యమంత్రి మాట నీటి మూటగా మిగిలి జాబ్‌లెస్ క్యాలెండర్‌గా ఉండి నిరుద్యోగులు ఆశలపై నీళ్లు చల్లారని ఆవేదన వ్యక్తం చేసారు..దీంతో వేలాది మంది చదువుకున్న నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్ల కోసం ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి ఈ నెల 31వ తేది కర్నూలు నగరంలోని టీజీవి లలిత కళాపరిషత్‌లో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ సదస్సుకు ముఖ్య అతిథిలుగా ఎఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలైరామన్, మాజీ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, కార్యదర్శి లెనిన్‌బాలులు, ఏపి ఉద్యోగ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సిద్దిఖ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, తదితర అతిరథులు పాల్గొంటాని వివరించారు.. కావున ఈ సదస్సుకు జిల్లాలో ఉన్న నిరుద్యోగులు, నాయకులు, అభిమానులు, అధికసంఖ్యలో తరలి వచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు..

## రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో
## వైసీపీ గెలుపు తథ్యం
### - గడపకు గడపకు సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల, మార్చి, 28, ప్రభాతవార్తః** ప్రజాసంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పాలిట పెన్నిదిగా మారానని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలంలోని పాండురంగాపురం గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో ఏఏ వర్గాలకు ఏవరికి చెందుతున్నాయో, ఏమాత్రం అందుతున్నాయో ఇంటింటికి తిరిగి లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. నవరత్నాలు సంక్షేమ పథకాలు ప్రజాధరణ పొందుతూ ప్రజల్లో జగన్‌పై నమ్మకం కుదిరి అభివృద్ధి దశలో పయనిస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పనులు చేపట్టి కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేవిధంగా అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు కూడ సమ్మత్తంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మార్కెట్‌యార్డు చైర్మన్ దేరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ యర్రబోలు పురుశోత్తమ్‌రెడ్డి, సర్పంచ్ దోలవతి, ఎంపిటిసి బసవ సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ బసవేశ్వర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నంద్యాల బార్ అసోసియేషన్
## అధ్యక్షులుగా విజయశేఖర్‌రెడ్డి




**నంద్యాల టెక్కె, మార్చి, 28, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలో 2023-24 సంవత ్సరానికి సంబందించి నూతన న్యాయవాదుల కార్యవర్గానికి సంబంధించి ఎన్నికల ప్రక్రియ మంగళవారం ముగిసింది. సోమవారం నామినేషన్ ప్రక్రియలో న్యాయవాదులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఎన్నికలల్లో ఏకగ్రీవానికి దారితీసింది. ప్రసిడెంట్ వేసిన గోళ్ళ జయకృష్ణ నామినేషన్ ఉపసంహారించుకోవడంతో ప్రక్రియ సాఫీగా సాగింది. దీంతో అధ్యక్ష స్థానానికి పోటీలో నిలిచిన విజయశేఖర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నాఉ. కార్యవర్గ నిర్వాహకులుగా ఉపాధ్యక్షులుగా రఘుప్రకాష్, జనరల్ సెక్రెటరీగా ప్రతాప్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా మద్దిలేటి యాదవ్, కోశాధికారిగా ఖాద్రీ, గ్రంధాలయ అధికారిగా బాబురావు, క్రీడల సెక్రెటరీగా ప్రసాద్‌రెడ్డి మహిళా ప్రతినిధిగా రాజేశ్వరీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షులు విజయశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సహకారంతో బార్ అసోసియేషన్ అభివృద్ధికి, న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. ఈసందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను న్యాయవాదులు అభినందించారు.

## మూడు వాలంటరీలకు
## పోస్టులకు 19 దరఖాస్తులు

**కోవెలకుంట్ల,మార్చి 28,ప్రభాతవార్త :** వైయస్అర్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిన వాలంటరీ వ్యవస్థలో బాగంగా మండలంలో మూడు వాలంటరీ పోస్టుల కోసం 19మంది దరఖాస్తులు చేసుకోగా మంగళవారము అభ్యర్థులకు యంపిడిఓ మహమ్మద్‌దౌలా, తహశీలుదారు పుష్పకుమారి ఈఓపిర్డి రాదికలు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో కోవెలకుంట్ల పట్టణం లోని 4 సచివాలయ పరిదిలో ఉన్న రెండు వాలంటరీలకు గాను 18మం ది దరఖాస్తులు చేసుకున్నారని వారు చెప్పారు.అలాగే గుల్లదుర్తిలో ఉన్న ఒక వాలంటరీకీ ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకుని హాజరు అయ్యారని చెప్పారు. ఈకార్యక్రమంలో వెలుగు ఎపియం గురుస్వామి ఉన్నారు.

